# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
బుధవారం | 27 ఆగస్టు 2025 | పేజీలు 8


## తొలి పూజకు సిద్ధమైన ఖైరతాబాద్ బడా గణేశ్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా దర్శనమివ్వనున్న విఘ్నేశ్వరుడి నవరాత్రి వేడుకలకు సర్వం సిద్ధమైంది. అందరూ ఎంతగానో ఎదురుచూసే ఖైరతాబాద్ బడా గణేశుడు 69 అడుగులు 28 వెడల్పుతో భక్తులను ఆశీర్వదించనున్నాడు. 84రోజుల పాటు 125 మంది కళాకారులు ఈ మహా గణనాథుడిని తీర్చిదిద్దారు. లక్షల మంది గణపయ్యను చూడటానికి వస్తుంటారు కాబట్టి ప్రభుత్వం అన్ని భద్రతాపరమైన ఏర్పాట్లు చేసింది. బుధవారం తొలిపూజను గవర్నర్ నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## 'ఆపరేషన్ సిందూర్' గణేశుడు... ఎక్కడో కాదు హైదరాబాదులోనే!

- హైదరాబాద్ పాతబస్తీలో ప్రత్యేక గణపతి విగ్రహం ఏర్పాటు
- 'ఆపరేషన్ సిందూర్' థీమ్‌తో ఆకట్టుకుంటున్న గణేశుడు
- వైమానిక దళ అధికారి రూపంలో కొలువుదీరిన వినాయకుడు
- మల్లికార్జునస్వామినగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- విగ్రహం ఏర్పాటుకు సుమారు రూ.10 లక్షల వ్యయం
- వినూత్న గణపతిని చూసేందుకు తరలివస్తున్న భక్తులు

-3 లో

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో వినాయక చవితి ఉత్సవ శోభ నెలకొంది. విభిన్న రూపాల్లో కొలువుదీరిన గణనాథులు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ పాతబస్తీలో ఏర్పాటు చేసిన ఓ వినూత్న గణేశుడి విగ్రహం అందరి దృష్టినీ తనవైపు తిప్పుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' అనే థీమ్‌తో వైమానిక దళ అధికారి రూపంలో ఉన్న ఈ గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు.పాతబస్తీ పరిధిలోని లలిత బాగ్ డివిజన్‌లో మల్లికార్జునస్వామినగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్



## పీసీసీ అధ్యక్షుడిగా ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు

- ఓటు చోరీకి పాల్పడితే అన్ని పార్లమెంట్ స్థానాలను బీజేపీయే గెలిచేదన్న ఎంపీ
- అందరం రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళదామా? అని సవాల్
- కాంగ్రెస్ ఎనిమిది చోట్ల ఎలా గెలిచిందని ప్రశ్న




**హైదరాబాద్ పెన్ పవర్:** పీసీసీ అధ్యక్షుడిగా ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని, ఓటు చోరీకి పాల్పడి ఉంటే దేశంలోని అన్ని పార్లమెంట్ స్థానాలను తామే గెలుస్తామని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యత మరిచి మాట్లాడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ ఎంపీలందరం రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళతామని, దానికి కాంగ్రెస్ సిద్ధమా? అని సవాల్ విసిరారు. రాజీనామా చేసే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు.మేం ఓట్ల చోరీకి పాల్పడినట్టయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎనిమిది చోట్ల ఎలా గెలిచింది, అసదుద్దీన్ ఒవైసీ ఎలా విజయం సాధించారని నిలదీశారు. దమ్ముంటే మీ ఎనిమిది మంది ఎంపీలతో రాజీనామా చేయించాలని, తాము కూడా రాజీనామా చేస్తామని అన్నారు. కొత్త ఓటరు లిస్టుతో మళ్లీ ఎన్నికలకు వెళదామని వ్యాఖ్యానించారు. అప్పుడు వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుస్తాయని అన్నారు. బీజేపీని అడిగి కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చారా అని ప్రశ్నించారు. కుంటిసాకులు చెప్పకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై నిజాయతీగా కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ లోపం కారణంగానే యూరియా కొరత తలెత్తిందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని యూరియా కొరత ఇక్కడే ఎందుకు ఉందని ప్రశ్నించారు.

## ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే భూసమస్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో మాత్రమే భూముల సమస్యలున్నాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోని భూముల వ్యవహారంపై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సర్వే నెంబర్ 194, 195లలో 754 ఎకరాల భూమి ఉందని ప్రభుత్వ న్యాయవాది మురళీధర్ రెడ్డి కోర్టుకు తెలిపారు. అందులో కేవలం 95 ఎకరాలు మాత్రమే ప్రభుత్వ భూమి అని, మిగతాదంతా పట్టా భూమి అని ఆయన పేర్కొన్నారు.

-2 లో



- రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం భూములకు సంబంధించి పిటిషన్
- సర్వే నెంబర్ 194, 195లోని 754 ఎకరాల భూమిపై పిటిషన్
- ప్రతివాదులకు నోటీసులు జారీ చేసి విచారణ వాయిదా వేసిన హైకోర్టు

# మట్టి గణపతుల వితరణ..

## కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో..!





- శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో..
- మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలి..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 26:** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించా లని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ప్రజలకు సూచించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మేడ్చల్ శాఖ సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సూరారం కాలనీ, జై శ్రీరామ్ నగర్‌లో మంగళవారం ఉచిత మట్టి గణపతులను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇప్పటికే చెరువులు, కుంటలు కాలుష్యంతో కలుషితమై పోతున్నాయని వీటికి తోడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు ఇతర కెమికల్స్‌తో చేసిన గణపతులు పూజించి చెరువులో నిమజ్జనం చేయడం వలన, చెరువులు, నదులలో జలం మరింత కలుషితమయ్యే ప్రమాదం ఉందని, అందుకే తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందరికి ఉచితంగా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘ సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, సుబ్రహ్మణ్యం స్వామి, హరి రాఘవేంద్ర, జగదీష్, కోటేశ్వరరావు, గడ్డం గోవర్ధన్ రావు, సూర్యనారాయణ, జైశ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజెందర్ సిబ్బంది రాకేష్, కిరణ్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే భూసమస్యలు: హైకోర్టు వ్యాఖ్య

- మొదటి పేజి తరువాయి

2012 జూన్ వరకు ఈ భూమి పట్టా భూమిగానే ఉందని, పొరపాటున నిషేధిత జాబితాలో చేర్చారని, ఆ తర్వాత సరిదిద్దడంతో భూయజమానుల పేరు మీద పట్టాలు వచ్చాయని కోర్టుకు తెలిపారు. 95 ఎకరాల నిషేధిత భూమిలో మాత్రం ఎలాంటి లావాదేవీలు జరగడం లేదని కోర్టుకు విన్నవించారు.

### ఏం జరిగింది?

నాగారంలో 700 ఎకరాల ప్రభుత్వ భూములున్నాయని, 2019 వరకు నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ 2018లోనే వాటికి పట్టాలు ఇచ్చారని మహేశ్వరం మండలం అమీర్‌పేటకు చెందిన మహేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. నిషేధిత జాబితాలో ఉన్న భూములకు పట్టాలు ఎలా ఇచ్చారని రెవెన్యూ శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పిటిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాల్లో వాస్తవం లేదని, అవి పట్టా భూములేనని మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా భూముల సమస్య ఇక్కడే ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. అయితే అధికారులు చెబుతున్న వివరాలకు, వాస్తవాలకు పొంతనలేదని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. రెండేళ్ల వయస్సు ఉన్నవారి పేరు మీద పట్టా భూమి ఉందని, ఇందుకు సంబంధించిన వివరాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దీంతో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసి విచారణను వాయిదా వేసింది.

## గణేష్ మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలి: కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





**ఎల్బీనగర్ పెన్ పవర్ ఆగష్టు 26:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలు,ఉత్సవ కమిటీ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన సమావేశానికి డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరిగే విధంగా జిహెచ్ఎంసి పోలీస్ శాఖ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేయాలని, గణేష్ నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పోలీస్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని వారు సూచించారు. అదేవిధంగా గణేష్ మండపాల వద్ద ప్రతినిత్యం ఒక కమిటీ సభ్యులు ఖచ్చితంగా ఉండాలని, నాణ్యతతో కూడిన విద్యుత్ తీగలు మాత్రమే వాడాలన్నారు. తగిన ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేసుకోవాలని, వీలైతే పోర్టబుల్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో డీఐ వంశీ క్రిష్ణ, పోలీస్ శాఖ సిబ్బంది, జలమండలి, విద్యుత్, జాతీయ రోడ్డు విస్తరణ అధికారులు, ఫైర్ స్టేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 29న కేబినెట్ భేటీ..సర్పంచ్ ఎన్నికలపై క్లారిటీ వచ్చేది అపుడే..




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీలో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్?చట్ట సవరణ ఆర్డినెన్స్?కేంద్రం వద్ద పెండింగ్?లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది ప్రభుత్వం . మరో వైపు కాళేశ్వరం అవకతవకలపై ఏర్పాటు చేసిన జిస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై అసెంబ్లీలో చర్చిస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాల తేది ఖరారు చేయనుంది కేబినెట్ భేటీ.

### 'ఆపరేషన్ సిందూర్' గణేశుడు...

## ఎక్కడో కాదు హైదరాబాదులోనే!

- మొదటి పేజి తరువాయి

ఈ విగ్రహాన్ని ప్రతిష్టించింది. దేశ రక్షణలో కీలకపాత్ర పోషించే సైనికులకు నివాళిగా ఈ రూపాన్ని ఎంచుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక విగ్రహం, మండపం ఏర్పాటు కోసం సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు వారు పేర్కొన్నారు. వైమానిక అధికారి దుస్తుల్లో గంభీరంగా కనిపిస్తున్న ఈ గణనాథుడిని చూసేందుకు భక్తులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.ప్రతి ఏటా ఒక కొత్త థీమ్‌తో గణేశుడిని ఏర్పాటు చేయడం తమ ఆనవాయతీ అని, ఈసారి దేశభక్తిని చాటేలా ఈ ప్రయత్నం చేశామని అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ వినూత్న గణపతితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు యువత ఆసక్తి చూపుతోంది. ఈ ప్రత్యేక థీమ్ వినాయక చవితి వేడుకలకు కొత్త శోభను తీసుకొచ్చిందని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# 3 రోజుల్లో నివేదిక ఇవ్వండి: స్వాతి కేసులో తెలంగాణ డీజీపీకి జాతీయ మహిళ కమిషన్ ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మేడిపల్లి స్వాతి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. స్వాతి మర్డర్ కేసును జాతీయ మహిళ కమిషన్ సుమోటోగా స్వీకరించింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీకి లేఖ రాసిన జాతీయ మహిళ కమిషన్.. స్వాతి కేసుకు సంబంధించిన సమగ్ర నివేదికను మూడు రోజుల్లో అందించాలని ఆదేశించింది. కాగా, అనుమానంతో స్వాతిని ఆమె భర్త మహేందర్ రెడ్డి దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. హత్య చేయడమే కాకుండా భార్య శరీర భాగాలను ముక్కలు ముక్కలు చేసి మూసీలో పడేశాడు. ఈ ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించడంతో ఈ కేసులోకి జాతీయ మహిళ కమిషన్ ఎంటర్ అయ్యింది.వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన మహేందర్ రెడ్డి, స్వాతి ప్రేమ వివాహం చేసుకున్నారు. ఉద్యోగం కోసం హైదరాబాద్ వచ్చారు. మహేందర్ రెడ్డి క్యాబ్ డ్రైవర్?గా చేస్తున్నాడు. స్వాతి పంజాగుట్టలోని కాల్ సెంటర్లో పనిచేసింది. ఇద్దరి మధ్య గొడవలు ఉండేవి. పెద్దల సమక్షంలో కాంప్రమైజ్ అయ్యారు. అయినప్పటికీ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతూనే ఉన్నాయి. చిన్న చిన్న విషయాలకే గొడవలు పడేవాళ్ళు.

ఇదే తరహాలో మొన్న.. 2025, ఆగస్ట్ 22న కూడా గొడవ పడ్డారు. స్వాతి గర్భవతి కావడంతో మెడికల్ చెకప్?కి తీసుకెళ్ళమని భర్తని అడిగింది. ఈ విషయంలో మొదలైన గొడవ పెద్దదయింది. భార్య స్వాతిని హత్య చేయాలని మహేందర్ రెడ్డి నిర్ణయించుకు న్నాడు. బోడుప్పల్?లో ఒక హాక్సా బ్లేడ్ కొన్నా డు. ఇంట్లో ఉన్న భార్యను గొంతు నులిమి చంపేశాడు. ఆ తర్వాత హాక్సా బ్లేడ్?తో స్వాతి మృతదేహాన్ని ముక్కలు ముక్కలు చేశాడు.తల ఒకసారి.. కాళ్ళు ఒకసారి.. చేతులు మరోసారి.. ఇలా మూడు సార్లు కవర్లలో చుట్టి శరీర భాగాలను ప్రతాప్ సింగారం మూసీలో పడేశాడు. అనంతరం కుటుంబ సభ్యుల సూచన మేరకు పోలీసులు ఎదుట లొంగిపోయాడు. పోలీసులు స్వాతి మొండాన్ని స్వాధీనం చేసుకున్నారు. శరీర భాగాల కోసం మూసీలో వెతికారు. వర్షాలతో వరద భారీగా ప్రవాహిస్తుండటంతో మూసీలో 10 కిలో మీటర్ల మేరకు వెతికన ఫలితం దక్కలేదు. స్వాతి మొండానికి డీఎ న్ఏ, పోస్ట్ మార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. శరీర భాగాలు లేకుండా కేవలం స్వాతి మొండానికే అంత్యక్రియలు నిర్వహించారు ఆమె కుటుంబ సభ్యులు. పోలీసులు నిందితుడు మహేందర్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు

# హైదరాబాద్ మహీంద్రా యూనివర్శిటీలో డ్రగ్స్ కలకలం.. ఐదుగురు విద్యార్థులకు పాజిటివ్




**హైదరాబాద్ పెన్ పవర్:**డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీం డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతోంది. ఎక్కడికక్కడ తనిఖీలు, మెరుపు దాడులతో డ్రగ్స్ మహమ్మారిని కట్టడి చేస్తోంది ఈగల్ టీం. అందులో ముఖ్యంగా హైదరాబాద్ నగరాన్ని డ్రగ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అనుక్షణం పర్యవేక్షిస్తున్నారు నార్కొటిక్ అధికారులు. అయినప్పటికీ డ్రగ్స్ వినియోగం మాత్రం తగ్గడం లేదు. అధికారుల కళ్లు గప్పి ఎక్కడో ఓ చోట డ్రగ్స్ వాడకం జరుగుతూనే ఉంది. లేటెస్ట్ గా ఆగస్టు 25న తెలంగాణ యాంటీ నార్కొటిక్ డీసీపీ సైదులు ఆధ్వర్యంలో ఈగల్ టీమ్ కుత్బుల్లాపూర్ బహదూర్ పల్లిలో మహీంద్రా యూనివర్సిటీ లో తనిఖీలు చేసింది. పక్కా సమాచారంతో యూనివర్సిటీలో కొంతమంది విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని తనిఖీలు చేపట్టారు తెలంగాణ యాంటీ నార్కోటిక్ అధికారులు. 14 మంది విద్యార్థులను పరీక్షించగా అందులో ఐదుగురు విద్యార్థులకు పాజిటివ్ వచ్చింది. 50 మంది విద్యార్థులను దర్యాప్తు చేస్తున్నారు. జీడిమెట్ల, సూరారంలోని శివాలయం కాలనీలో దాడి చేసిన ఈగల్ టీం.. నలుగురు నేవెళ్ల టంగ్ బ్రమ్, అంబటి గణేశ్, బూస శివకుమార్, మహమ్మద్ ఆషర్ జావెద్ ఖాన్ ను అరెస్ట్ చేశారు అధికారులు. వారి నుంచి 1.15 కిలోల గంజా, 47 గ్రాముల %ూ+% వీడ్, డ్రగ్ ప్యాకింగ్ మెటీరియల్, వెయింగ్ మిషన్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

మల్నాడు రెస్టారెంట్ కేసు దర్యాప్తులో భాగంగా శ్రీ మారుతి కొరియర్స్ ఫ్రాంచైజీ అయిన రాజేష్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా డ్రగ్ పార్శిల్స్ బుక్ చేసుకున్నట్లు గుర్తించారు. ఢిల్లీ, బీదర్ నుంచి డ్రగ్స్ ఆర్డర్ చేసినట్లు గుర్తించారు అధికారులు. నైజీరియన్ డ్రగ్ సరఫరాదారుడిగా

నిక్ అనే వ్యక్తి మహీంద్రా యూనివర్సిటీలోని భాస్కర్, దినేష్ అనే విద్యార్థులుతో సంబంధం పెట్టుకుని టాబ్లెట్లు కొనుగోలు చేసి ఇతర విద్యార్థులకు సరఫరా చేస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈగల్ రైడింగ్ లిస్టులో సింబయాసిస్ కాలేజ్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, గురునానక్ ఇంజినీరింగ్ కాలేజ్, చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ IIIT బాసరా, JNTU జోగిపేట, ICFAI, ఉస్మానియా యూనివర్సిటీ లు ఉన్నవి

## తిరుమలలో తప్పిన పెను ప్రమాదం..రోడ్డుపై కూలిన చెట్టు..సెక్యూరిటీ గార్డుకు గాయాలు




**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమలలో పెద్ద ప్రమాదం తప్పింది. మంగళవారం(ఆగస్టు26) ) మధ్యాహ్నం తిరుమల ఎంబీసీ సమీపంలో పెద్ద చెట్టు ఒక్కసారిగా నేలకూలింది. ఈ ప్రమాదంలో టీటీడీ ప్రైవేట్ భద్రతా సిబ్బంది చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. గార్డును చికిత్స కోసం వెంటనే అశ్వినీ ఆస్పత్రికి తరలించారు. ఘటన జరిగినప్పుడు చెట్టుకు సమీపంలో భక్తులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణనష్టం జరగలేదు. చెట్టు పడిన సందర్భంలో భారీ శబ్దం రావడంతో భక్తులు, సిబ్బంది ఒక్కసారిగా గందరగోళానికి గురయ్యారు.

సంఘటన సమాచారం అందుకున్న వెంటనే విజిలెన్స్ అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకుని ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. కూలిపోయిన చెట్టు భాగాలను తొలగింపు పన్నుల చేపట్టారు. భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## ప్రియుడితో కలిసి భర్తను చంపి... మూర్ఛ రోగంతో చనిపోయాడంటూ బంధువులకు ఫోన్





**హైదరాబాద్ పెన్ పవర్:**పచ్చని సంసారంలో వివాహేతర సంబంధాలు చిచ్చు పెడుతున్నాయి. గుట్టు రట్టు కావడంతో చివరకు ప్రాణాలు తీస్తున్నాయి. భార్యలు భార్యలను.. భర్తలు భార్యలను చంపుతోన్న ఘటనలు రోజురోజుకు కలవర పెడుతున్నాయి. ఇలా వరుస ఘటనలతో పెళ్లి మాట తలచుకుంటేనే వణుకు పుట్టేలా చేస్తున్నారు.

లేటెస్ట్ గా వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిందో మహిళ. ఈ దారుణ ఘటన నిర్మల్ జిల్లాలో జరిగింది. నిర్మల్ జిల్లా సోన్ మండలం వెల్మల్ గ్రామానికి చెందిన నాగలక్ష్మి .. అదే గ్రామానికి చెందిన మహేష్ ఇద్దరు కలిసి వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. ఈ విషయం ఇటీవల భర్త హరిచరణ్ కు తెలియడంతో భర్తను టవల్ తో గొంతు నులిమి హతమార్చారు ఇద్దరు. చనిపోయిన భర్త హరిచరణ్ ను బాత్రూంలో ఉంచి మూర్ఛ రోగంతో చనిపోయాడని బంధువులందరికి ఫోన్ చేసి చెప్పింది భార్య నాగలక్ష్మి. అయితే దుబాయ్ లో ఉన్న హరిచరణ్ కొడుకు కృష్ణ హుటాహుటిన గ్రామానికి వచ్చాడు . తల్లిపై అనుమానంతో కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగి హత్యా నేరంగా విచారణ జరిపారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి మీడియా ముందు ప్రవేశ పెట్టారు.

# ఇండియాలో రూ.70వేల కోట్లు ఇన్వెస్ట్ చేస్తున్న ఆటోమొబైల్ దిగ్గజం సుజుకీ..!







**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ సుజుకీ మోటార్ కార్పొరేషన్ భారతదేశంలో మరింత ఆటో రంగంలో మరింతగా చొచ్చుకెళ్లేందుకు భారీ ప్రణాళికలు ప్రకటించింది. రానున్న5 నుంచి 6 సంవత్సరాల్లో రూ.70వేల కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధి డైరెక్టర్, ప్రెసిడెంట్ తోషిహిరో సుజుకీ ఆగస్టు 25న వెల్లడించారు. నేడు కంపెనీ ఈరోజు తమ తొలి మేడ్ ఇన్ ఇండియా ఇవితారా ఎలక్ట్రిక్ కారును ప్రధాని మోడీ చేతుల మీదుగా విడుదల చేసింది. ఈ క్రమంలోనే భారతదేశంలో మరిన్ని పెట్టుబడికి ముందుకొస్తున్నట్లు ప్రకటించింది సుజుకీ. భారతదేశంలో గత 4 దశాబ్దాలుగా సుజుకీ ప్రయాణానికి ముఖ్య భాగస్వామిగా నిలిచిందని తోషిహిరో సుజుకీ హర్షం వ్యక్తం చేశారు. "గ్రీన్ మొబిలిటీ" పై భారత్ ఉంచిన దృష్టికి తాము పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తామని, అలాగే వికసిత భారత్ లక్ష్య సాధనలో తాము కూడా భాగస్వాములమని చెప్పారు తోషిహిరో. కార్బన్ న్యూట్రాలిటీని సాధించేందుకు మల్టీ పవర్‌ట్రెయిన్ వ్యూహం అనుసరించనున్నట్లు వెల్లడించారు. అందులో ఎలక్ట్రిక్ వాహనాలు, స్ట్రాంగ్ హైబ్రిడ్ టెక్నాలజీ, ఎథనాల్ ఫ్లెక్స్ ఫ్యూయెల్, కంప్రెస్డ్ బయోగ్యాస్ వంటి పరిష్కారాలు ఉపయోగించబోతున్నట్లు చెప్పారాయన. ఆయన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో గుజరాత్‌లో తమ పెట్టుబడులకు మోడీ ఇచ్చిన ప్రోత్సాహం మలుపు తిరగజేసిందని అన్నారు. ప్రస్తుతం గుజరాత్ ఫ్యాక్టరీ ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమొబైల్ హబ్‌లలో ఒకటిగా రూపుదిద్దుకోబోతోంది. ఒక మిలియన్ యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం అక్కడ ఏర్పడనుంది. దేశంలో తయారైన బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాలను యూరప్, జపాన్‌తో పాటు 100కి పైగా దేశాలకు ఎగుమతి చేయనున్నట్లు సుజుకీ ప్రకటించింది. భారత్‌లోనే తొలిసారిగా లిథియం అయాన్ బ్యాటరీలు, సెల్స్ తయారీ ప్రారంభం చేసినట్లు చెప్పారు. ఇవి టోషిబా%-%డెన్సో%-%సుజుకీ సంయుక్త ప్లాంట్‌లో తయారవుతున్నాయి. మేజర్ రా మెటీరియల్స్, కొన్ని సెమీకండక్టర్ భాగాలు మాత్రమే జపాన్ నుంచి వస్తున్నాయి తప్ప మిగతా అన్నీ దేశీయంగానే తయారవుతున్నాయని వెల్లడించారు. ఇది నిజమైన ఆత్మనిర్భర్ భారత్‌కు నిదర్శనమని వెల్లడించారు తోషిహిరో .

# ట్రంప్ టారిఫ్స్ తో 66 శాతం భారత ఎగుమతులపై ఎఫెక్ట్.. లాభపడనున్న వియత్నాం..!

**హైదరాబాద్ పెన్ పవర్:**2025 ఆగస్టు 27 నుంచి అమెరికా ప్రభుత్వం భారత్ నుంచి దిగుమతులపై 50% ట్యారిఫ్స్ అమలులోకి వస్తున్నాయి. ఈ నిర్ణయం భారతంలోని టెక్స్ టైల్, డైమండ్స్, జ్యువెలరీ, కార్పెట్లు, ఫర్నిచర్ వంటి ప్రధాన ఎగుమతుల రంగాలను తీవ్రంగా ప్రభావితం చేయబోతున్నాయని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ నివేదిక ప్రకారం తెలుస్తోంది. మ్మొత్తంగా భారతదేశం నుంచి అమెరికాకు వెళ్లే వస్తువుల్లో ఎక్కువ శాతం టారిఫ్స్ హీట్ చూడనున్నాయని తెలుస్తోంది. అమెరికాకు భారతదేశం నుంచి ఎగుమతయ్యే మొత్తం ఎగుమతుల్లో సుమారు 66% వస్తువులు సుంకాల ప్రభావాన్ని చూస్తాయని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ నివేదించింది. ఈ ఉత్పత్తుల విలువసుమారు 60.2 బిలియన్ డాలర్లకు పైనే ఉంటుందని పేర్కొంది. 50% ట్యారిఫ్‌కు లోనైన ఉత్పత్తుల కారణంగా ఎగుమతులు 70% వరకు తగ్గే అవకాశం ఉందని వెల్లడైంది. ఇది భారత ఎగుమతుల మొత్తం మొత్తాన్ని 2025 ఆర్థిక సంవత్సరంలో 86.5 బిలియన్ డాలర్ల నుండి 2026 ఆర్థిక సంవత్సరంలో 49.6 బిలియన్









డాలర్లకి తగ్గిపోవాలని నివేదించబడింది. ఈ పరిణామాలు అమెరికా మార్కెట్లకు భారత్ దూరం కావటంతో పాటు ఉద్యోగాల నష్టం, ఆర్థిక వృద్ధి నెమ్మదించటం వంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది భారత్. దీంతో మరోవైపు వాణిజ్య అవకాశాలను చైనా, వియత్నాం, మెక్సికో వంటి దేశాలు పొందుతూ భారత వ్యాపారవాటాను లాభాలుగా మార్చుకోవచ్చని నివేదిక చెప్పింది. అమెరికా పెంచిన టారిఫ్స్ కారణంగా భారత ఆర్థిక వృద్ధి సుమారు 0.9 శాతం మేర తగ్గే అవకాశం ఉందని అంచనాలు చెబుతున్నాయి. భారత్ ఇందుకు వ్యతిరేకంగా వ్యూహాత్మక మార్పులు చేపట్టి, రవాణా రంగంలో మునుపటి స్థితిని కోల్పోకుండా ప్రయత్నించాల్సి ఉంటుందని నివేదిక సూచించింది.

**టారిఫ్స్ ఎఫెక్ట్ వల్ల కలిగే కీలక నష్టాలు..**

2025 ఆగస్టు 27 నుంచి 50% ట్యారిఫ్‌లు అమలులోకి వస్తాయి.

టెక్స్ టైల్స్, డైమండ్స్, జ్యువెలరీ, ఫర్నిచర్, రొయ్యలు, ఆర్గానిక్ కెమికల్స్, మెటల్స్, మెషినరీ, కార్పెట్స్ వంటి రంగాలు ప్రధానంగా ప్రభావితమయ్యాయి.

భారత ఎగుమతులు 70% వరకు తగ్గే అవకాశముంది.

ఉపాధి నష్టాలు, ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావం.

ప్రత్యామ్నాయ సరఫరాదారులు: చైనా, వియత్నాం, మెక్సికో. భారత ఆర్థిక వృద్ధి రేటు 6.5% నుండి 5.6%కి పడిపోస్తుంది.


# మేకల దొంగలు బాబోయ్..

## కాస్ట్లీ కార్లలో వచ్చి కామ్‌గా ఎత్తుకెళ్తారు..

## సంపాదన రూ.50 లక్షలకు పైనే !








హైదరాబాద్ పెన్ పవర్: ఆ మధ్య హైదరాబాద్ లో ఆవుల దొంగలను చూశాం. రాత్రి వేళల్లో ఖరీదైన కార్లలో వచ్చి ఆవులను ఎత్తుకెళ్లడం సంచలనం రేపింది. ఆవులే కాదు.. మేకలు, గొర్రెల దొంగలు కూడా బయలుదేరారు. సేమ్ అదే స్కెచ్.. అదే స్టైల్. రాత్రుల్లో కార్లలో రావడం.. సైలెంట్ గా ఎత్తుకెళ్లడం. మంగళవారం (ఆగస్టు 26) నల్గొండ జిల్లాలో నాలుగు జిల్లలకు చెందిన దొంగల ముఠాను పట్టుకున్నారు జిల్లా పోలీసులు. మేకల దొంగలను అరెస్టు చేసిన తర్వాత వాళ్ల ప్లాన్ లు.. వాళ్ల దగ్గర ఉన్న డబ్బు, వాహనాలు చూసి షాకయ్యారు పోలీసులు. పట్టుబడిన వారిలో నాలుగు గ్యాంగ్ లలో మొత్తం 16 మంది సభ్యులు ఉన్నారు. వీళ్లంతా 26 నేరాలలో 200 లకు పైగా మేకలను దొంగిలించినట్లు పోలీసులు చెబుతున్నారు. వీరి వద్ద 2 లక్షల 46 వేల రూపాయల నగదు, 2 లక్షల 75 వేల రూపాయల విలువైన 22 గొర్రెలు, రూ.47 లక్షల విలువై 8 కార్లు స్వాధీనం చేసుకున్నారు. గతంలో 30కి పైగా నేరాలలో జైలు జీవితం గడిపినా నిందితుల ప్రవర్తన మారలేదని పోలీసులు అంటున్నారు. శాలిగౌరారం బైరవోనిబండ %శ% రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. దొంగిలించిన మేకలను సంతలలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలకు పాల్పడుతున్నారు. వీరు నాలుగు గ్యాంగ్ లుగా ఏర్పడి దొంగతనాలు చేస్తున్నారు. సంపంగి వెంకటేష్, వెంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సంపంగి శారద, వారికుప్పల రవి అలియాస్ చింటూ, గండికోట శివ కుమార్ , అమ్ములూరి విజయ్ , వరికుప్పల రాజు , లింగాల అశోక్ , ఉండం కళ్యాణి , కొటేశ్ అలియాస్ లడ్డు , కనుకుల బేబీ అనే ఎనిమిది మంది రెండు గ్యాంగులుగా ఏర్పడి మునుగోడు, గుర్రంపూడు, నిడ్మనూర్, డిండి, కేతేపల్లి, వాడపల్లి, మర్రిగూడ, చింతపల్లి, మల్లెపల్లి, యాచారం, బాలానగర్, సిద్దాపూర్, కడ్తాల్, కొత్తూర్ పోలీస్ స్టేషన్ ల పరిదిలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇంకో గ్యాంగ్ లో వినోద్, ప్రసాద్, సహదేవ్, కలసి ఒక గ్యాంగ్ గా ఏర్పడి చిట్యాల, భవనగిరి అన్ని మండలాలలో 26 దొంగతనాలలో దాదాపు 200 మేకలను దొంగతనం చేశారని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ %ఆగా% తెలిపారు.

# కాచిగూడలో ఆకట్టుకుంటోన్న S-400 గణేషుడు

హైదరాబాద్ పెన్ పవర్:వినాయక చవితి వచ్చింది అంటే ముందుగా గుర్తొచ్చేది.. బొజ్జ గణపయ్య బుజ్జి బుజ్జి బొమ్మలే. ఏ ఊరు చూసినా ఆ గణనాయకుడి విగ్రహాలే. వీధివీధినా వెరైటీ విగ్రహాలతో మూషిక వాహనుడు మనకు దర్శనమిస్తాడు. అందుకే వినాయక చవితి వచ్చిందంటే వెరైటీ వెరైటీ ఆలోచనలన్నీ బయట పడుతుంటాయి. ట్రెండ్‌కి తగ్గట్టు కూడా వినాయకుడిని మలుస్తుంటారు. బాహుబలి వినాయకుడని..కేజీఎఫ్ ఇలా రకరకాల వినాయకులు దర్శనమిస్తుంటాయి.

హైదరాబాద్ లోని కాచిగూడలో మండపానికి తరలిస్తుండగా విన్నూతంగా %ూ% 400 గణనాథుడు దర్శనమిచ్చాడు. ఆర్మీ వెహికల్ ను ప్రధానీ మోదీ డ్రైవింగ్ చేస్తున్నట్లు ఉన్న ఈ వినాయకుడి విగ్రహం అందరినీ ఆకట్టుకుంటోంది. పహల్గామ్ అటాక్ కు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత్.. పాక్ ను దెబ్బతీయడానికి ఈ %ూ% 400 యుద్ధ విమానాన్ని ఉపయోగించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ కు గుర్తుగా %ూ%400 వినాయకుడిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ఘట్ కేసర్ లో ఈ విగ్రహం తయారు చేయించినట్లు చెప్పారు.




ఎస్ 400 క్షిపణి భారత్? సుదర్శన చక్రంగా గుర్తింపు పొందింది. మనదేశం ఈ క్షిపణి కోసం 2018లో 35 వేల కోట్లతో కొనుగోలు చేసేవిధంగా రష్యాతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా మొత్తం ఐదు ఎస్ 400 యూనిట్లు కొనుగోలు చేస్తుంది. ఇప్పటివరకు మూడు ఎస్ 400 యూనిట్లు భారత్ లో ఉన్నాయి. మిగతా రెండు 2026కల్లా రానున్నాయి. ప్రతి ఎస్ 400 యూనిట్ ఒకేసారి 160 లక్ష్యాలను ట్రాక్ చేసి 72 లక్ష్యాలపైన దాడి చేయగల సామర్థ్యం కలిగి ఉంది.

వీటి పరిధి 40 కిలోమీటర్ల నుంచి 400 కిలోమీటర్ల వరకు వెళ్లగలదు. అంతేకాకుండా గరిష్టంగా 30 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న లక్ష్యాలను సైతం ఛేదించగల శక్తి ఉన్నది. ఎస్-400 క్షిపణి లాంచర్లు, శక్తిమంతమైన రాడార్, కమాండ్ సెంటర్ అనే మూడు భాగాలను కలిగి ఉంది. ఇది విమానాలు, క్రూయిజ్ క్షిపణులు వేగంగా కదిలే మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను కూడా ఛేదించగలదు. ఎస్-400 దాదాపు అన్ని రకాల ఆధునిక యుద్ధ విమానాలను మోసుకెళ్లగలదు. దీని రాడార్ 600 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను గుర్తించగలదు.

# కోనేరులో కాళ్లు కడిగిన యూట్యూబర్.. అపవిత్రం అయ్యిందనీ శుద్ధి కార్యక్రమం చేపట్టిన గురువాయూర్ దేవస్థానం



హైదరాబాద్ పెన్ పవర్:సోషల్ మీడియా ఇన్?ఫ్లుయెన్సర్స్ సరదా కోసమో, పాపులారిటీ కోసమో లేదంటే కంటెంట్ కోసమో తీస్తున్న వీడియోలు తీవ్ర వివాదాస్పదంగా మారుతున్నాయి. ఆ మధ్య తిరుమలలో రీల్స్ చేయడం వివాదాస్పదం అయిన సంగతి తెలిసిందే. అంతకు మించిన వివాదాస్పద ఘటన కేరళలో జరిగింది. దేశ వ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన గురువాయూర్ దేవస్థానంలో ప్రముఖ యూట్యూబర్ రీల్స్ చేయడం వివాదాస్పదంగా మారింది. ఆలయాన్ని అపవిత్రం చేశారాని.. ఏకంగా ఆరు రోజుల శుద్ధి కార్యక్రమానికి పూనుకున్నారంటే ఎంత వివాదాస్పదం అయ్యిందో అర్థం చేసుకోవచ్చు.

వివరాల్లోకి వెళ్తే.. మలయాళం బిగ్?బాస్ కంటెస్టెంట్, యూట్యూబర్, సోషల్ మీడియా ఇన్?ఫ్లుయెన్సర్ జాస్మిన్ జాఫర్ చేసిన రీల్స్ తీవ్ర వివాదాస్పదం అవ్వటంతో పాటు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కారణం.. శ్రీకృష్ణ దేవాలయాలలో పేరుగాంచిన కేరళ గురువాయూర్ దేవస్థానంలో రీల్ చేయడం. కోనేరులో కాళ్లు ఆడిస్తూ వీడియో షూట్ చేయడంతో దేవస్థానం బోర్డుతో పాటు అక్కడి హిందూ సంఘాలు మండిపడుతున్నాయి.

పవిత్రమైన దేవస్థానం కోనేరులో కాళ్లు పెట్టి అపవిత్రం చేసిందని భగ్గుమంటున్నారు భక్తులు. హిందూ ఆచారాలను, సంప్రదాయాలను ఒక హిందువేతర వ్యక్తి అపవిత్రం చేసిందని మండిపడుతున్నారు.

**ఆరు రోజుల శుద్ధి కార్యక్రమం:**

దేవస్థానం కొలనులో కాళ్లు పెట్టి అపవిత్రం చేసిందని భక్తులు, హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. దేవస్థానం బోర్డు తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ఆరు రోజుల పాటు శుద్ధి కార్యక్రమం చేయనున్నట్లు ప్రకటించారు. అందులో 18 రకాల ప్రత్యేక పూజల ద్వారా సంప్రోక్షణ చేయనున్నట్లు ప్రకటించారు. మంగళవారం (ఆగస్టు 26) నుంచే శుద్ధి కార్యక్రమం మొదలుపెట్టినట్లు చెప్పారు. ఈ ఆరు రోజులు శుద్ధి కార్యక్రమాలు చేస్తున్నందున.. దర్శనానికి భక్తులను అనుమతించడం లేదు. దేవస్థానంలో షూట్ చేసి, ఆలయ పరిసరాలు అపవిత్రం చేశారని ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దేవస్థానంలో ఫోటోగ్రఫీ నిషేధిస్తూ హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ ఇచ్చారు. ఈ ఇష్యూ తీవ్ర వివాదం అవ్వడంతో జాస్మిన్ క్షమాపణ చెప్పింది. ఎవరి మనోభావాలు దెబ్బతీసే ఉద్దేశం లేదని.. ఫోటో గ్రఫీ నిషేధం ఉన్న సంగతి తెలియదని చెప్పింది. దేవాలయ ఆచారాలు తెలియకే రీల్ చేశానని.. క్షమాపణలు చెప్పింది.

# వైష్ణోదేవీ ఆలయ మార్గంలో విరిగిపడ్డ కొండచరియలు.. ఐదుగురు మృతి.. 14 మందికి గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మూ కాశ్మీర్?ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. రియాసి జిల్లాను కుండపోత వాన ముంచెత్తింది. ఈ క్రమంలోనే శ్రీ మాతా వైష్ణో దేవి మందిరానికి వెళ్లే మార్గంలోని అర్ధ్‌కువారి ఇంద్రప్రస్థ భోజనాలయ సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఐదుగురు మరణించారు. మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. రంగంలోకి దిగిన సహాయక బృందాలు ఘటన స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. తీవ్రంగా గాయపడిన యాత్రికులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింది నుంచి రెండు మృతదేహాలను వెలికితీసి కాట్రా ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలంలో ఆర్మీ యుద్ధ ప్రాతిపదిక సహాయక చర్యలు చేపట్టింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. వైష్ణో దేవి ఆలయ బోర్డు





పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. యాత్రికుల భద్రత దృష్ట్యా వైష్ణో దేవి యాత్రను తాత్కాలికంగా నిలిపివేసింది ఆలయ బోర్డు. భక్తులు ఆందోళన చెందకుండా.. బోర్డు మార్గదర్శకాలు పాటించాలని సూచించింది. జమ్మూ కాశ్మీర్‌లోని కథువా, సాంబా, దోడా, జమ్మూ, రాంబన్, కిష్త్వార్ సహా అనేక జిల్లాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. దోడా జిల్లాలో క్లౌడ్ బరస్ట్ వల్ల నలుగురు మృతి చెందగా.. కొందరు వరదలో గల్లంతయ్యారు. ఇండ్లు, ఆసుపత్రులు, హోటల్స్ వరదల్లో కొట్టుకుపోయాయి. భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణం దృష్ట్యా జమ్మూ డివిజన్ అంతటా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించారు అధికారులు. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో జమ్మూ-శ్రీనగర్ మధ్య రాకపోకలు నిలిచిపోయా యి. మరోవైపు తావి నది ఉప్పొంగి ప్రవహిస్తుండ టంతో పాటు అనేక నదులు, వాగులలో నీటిమట్టం ఇప్పటికే ప్రమాదకర స్థాయికి మించి ప్రవహిస్తోంది. (మంగళవారం ఆగస్ట్ 26) రాత్రి వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. నదులు, చెరువులు, కుంటలు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతా లకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు అధికా రులు. ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురువడం, పలు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

# హిమాచల్?పై ప్రకృతి ప్రకోపం.. మనాలిని ముంచేసిన వరదలు.. రోడ్లు, బిల్డింగులు, ట్రక్కులు.. అన్నీ నీళ్లలోకే



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రకృతి అందాలతో భూతల స్వర్గాన్ని తలపించే హిమాచల్ ప్రదేశ్ ఇప్పుడు జలవిలయంలో చిక్కుకుంది. ఎటు చూసినా వరదలు, కొట్టుకుపోయిన గ్రామాలు, లోయలను తలపిస్తున్న రోడ్లు. భారీ వర్షాలకు కొండలపై నుంచి నదులు పొంగి పొర్లుతున్నట్లుగా ఘోరమైన వరదలు ముంచెత్తడంతో గ్రామాలు కొట్టుకుపోతున్నాయి. జనాలు నిలువనీడ లేక విలవిలలాడుతున్నారు. గత కొద్ది రోజులుగా హిమాచల్ ప్రదేశ్ లో కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనం స్తంభించింది. ముఖ్యంగా సోమ, మంగళ వారాల్లో (ఆగస్టు 25, 26) మనాలిలో క్లౌడ్ బరస్ట్ కావడంతో.. ఊహించలేనంత నష్టం వాటిల్లింది. భారీ వరదలకు షాపులు కొట్టుకుపోయాయి.. బిల్డింగులు కూలిపోయాయి.. హైవేలన్నీ కోతకు గురై లోయలను తలపిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో ఇండ్లు కొట్టుకుపోగా.. మరికొన్ని ఇండ్లు బురదలో కూరుకుపోయాయి. భారీ వర్షాల కారణంగా బియాస్ నది ఉప్పొంగుతోంది. మంగళవారం బియాస్ వరదల కారణంగా పెద్ద బిల్డింగు నేలకూలింది. అదే విధంగా షాపులు కొట్టుకుపోయాయి. మనాలి-లేహ్ హైవే మొత్తం బ్లాక్ అయిపోయినట్లు అధికారులు ప్రకటించారు. రోడ్లన్నీ ధ్వంసం అవ్వడంతో దారులన్నీ మూసుకుపోయి.. చాలా ప్రాంతాల్లో వందల సంఖ్యలో ప్రజలు చిక్కుకున్నారని తెలిపారు. మనాలిలోని బహంగ్ లో రెండు అంతస్తుల బిల్డింగు వరదలో కొట్టుకుపోవడం భయాందోళనకు గురిచేస్తోంది. అదే విధంగా రెండు రెస్టారెంట్లు, రెండు షాపులు కూడా కూలిపోవడం చూస్తే అక్కడ పరిస్థితి ఎంత అల్లకల్లోలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**చూస్తుండగానే కొట్టుకుపోయిన హెవీ లోడెడ్ ట్రక్కు:**

పూర్తిగా లోడ్ చేసుకుని వస్తున్న పెద్ద ట్రక్కు చూస్తుండగానే వరదలో బోల్తా పడింది. వరద తీవ్రతకు ఒక్కసారి బోల్తాపడి కొట్టుకుపోయింది. బరువుతో ఉంది కదా వాగును దాటొచ్చు అనుకున్నట్లుంది డ్రైవర్. కానీ దురదృష్టవశాత్తు వరదల్లో కొట్టుకుపోయింది. ఆ ట్రక్కు ఎంత వరకు కొట్టుకుపోయిందో కూడా ట్రేస్ చేయలేకపోయారు అధికారులు. భారీ వరదల కారణంగా మనాలీ-లేహ్ హైవేను మూసేశారు. అదే విధంగా కుల్లూ-మనాలి మధ్య ఉన్న హైవే పూర్తిగా కొట్టుకుపోయినట్లు అధికారులు ప్రకటించారు.

%బియాస్ నదిలో వాటర్ లెవల్స్ పెరగడంతో ఇండ్లతో పాటు పత్లీకుహల్ లోని ఫ్యాక్టరీలోకి నీళ్లు చేరుకున్నాయి. ఒక్కసారిగా బలంగా వచ్చిన నీళ్ల తాకిడికి ఫ్యాక్టరీలోని వస్తువులు కొట్టుకుపోయాయి. హెవీ రెయిన్ అలర్ట్ లోనే హిమాచల్ ప్రదేశ్: ఇప్పటికే హిమాచల్ పూర్తిగా ధ్వంసం అవ్వగా.. ఇంకా భారీ వర్షాలు కురుస్తాయని రెయిన్ అలర్ట్ ప్రకటించింది వాతావరణ కేంద్రం. దీంతో ఎప్పుడు ఏమవుతుందోనని ప్రజలు భిక్కుభిక్కుమంటూ భయాందోళన నడుమ గడుపుతున్నారు. మండిలో రెండు బిల్డింగులతో పాటు 40 షాపులు కొట్టుకుపోయాయి. కన్నూర్ జిల్లాలో కన్నీ గ్రామం వరదలకు పూర్తిగా ధ్వంసం అయినట్లు ప్రకటించారు.

శిమ్లా జిల్లాలో అన్ని స్కూళ్లకు హాలీడే ప్రకటించారు. సోమవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కొండచరియలు విరిగిపడటంతో పాటు చెట్లు వేళ్లతో సహా కూలిపోయాయి. దీంతో రోడ్లన్నీ బ్లాకయ్యాయి. కాంగ్రా, చంబా, లహాల్ స్పితీ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది వాతావరణ కేంద్రం. ఉనా, హమీర్పూర్, బిలాస్పూర్, సొలాన్, మండీ, కుల్లు, షిమ్లా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నడూ లేనంత వానలు ఈసారి కురుస్తున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 20 నుంచి కంటిన్యూగా వర్షాలు కురుస్తుండటంతో రాష్ట్రం మొత్తం అతలాకుతలం అయ్యింది. రోడ్లు, హైవేలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంట పొలాలు పూర్తిగా నష్టపోవడంతో ఆహార కొరతతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

# సెబీ దాడులపై రియాక్ట్ అయిన మార్కెట్ గురు అవధూత్ సాథే.. అసలు ఎవరు ఈయన..?



**హైదరాబాద్ పెన్ పవర్:**గతవారం దేశీయ స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీ మార్కెట్ గురు అవధూత్ సాథేకు సంబంధించిన కర్జాత్ ప్రాంగణంలోని అకాడమీలో సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. పూణేకు చెందిన ఈ ఫిన్‌ఫ్లూయెన్సర్ రెగ్యులేటరీ స్కానర్ కిందకు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఆయన ట్రేడింగ్ గురించి ట్రైనింగ్ ఇచ్చేటప్పుడు మధ్యలో డాన్స్ చేయటం, పెద్ద స్కీన్ పై చార్ట్స్ చూపిస్తూ తన విద్యార్థులను వేదికపైకి పిలవటం వంటి ప్రత్యేకమైన విధానంలో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ట్రైనింగ్ ఇస్తూ ప్రసిద్ధి చెందారు. ఆగస్టు 20 తెల్లవారు జామున సాథేకు చెందిన కర్జాత్ ట్రేడింగ్ అకాడమీలో సోదాలు నిర్వహించిన తర్వాత తాజాగా ఆయన ఈ అంశంపై స్పందించారు. తమ అకాడమీ స్టాక్ టిప్స్ ఇవ్వటం ఇన్వెస్ట్మెంట్ అడ్వైజరీ లేదా ఖచ్చితంగా లాభాలను తెప్పిస్తామంటూ ఎలాంటి అక్రమ విధానాలకు పాల్పడటం లేదని సెబీ సోదాల తర్వాత వివరణ ఇచ్చింది. తాము ఒక ఖచ్చితమైన ట్రైనింగ్ విధానం ద్వారా ఇండిపెండెంట్ ట్రేడర్లు, ఇన్వెస్టర్లకు పెట్టుబడులకు సంబంధించి శిక్షణ మాత్రమే ఇస్తున్నట్లు ట్రేడింగ్ అకాడమీ చెబుతోంది. అవధూత్ సాథే ఫిన్‌ఫ్లూయెన్సర్ కాదని కూడా చెబుతూ వార్తా కథనాల్లో ఆయనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని వివరణ ఇచ్చారు.

ంప్రస్తుతం తాము సెబీకి దర్యాప్తులో పూర్తిగా సహకరిస్తున్నామని, తాము కేవలం ఇన్వెస్టర్లకు సరైన జ్ఞానాన్ని, మైండ్ సెట్, క్రమశిక్షణను మాత్రమే క్యాపిటల్ మార్కెట్ల గురించి నేర్పిస్తున్నట్లు అకాడమీ వెల్లడించింది. ఇది మార్కెట్ల ఆరోగ్యకరమైన పురోగతికి సహాయపడుతుందని వివరించింది. గతవారం రెండు రోజుల పాటు అకాడమీ ప్రాంగణాల్లో జరిపిన సోదాల్లో సెబీ ఏం గుర్తించిందనే వివరాలు మాత్రం ఇప్పటి వరకు బయటకు రాలేదు. అవధూత్ సాథే వాస్తవానికి ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేశారు. సింగపూర్, ఆస్ట్రేలియా, యూఎస్ లో ఉన్న తర్వాత ఇండియాకు తిరిగి వచ్చారు. 2007లో ఉద్యోగం మానేసి ఫుల్ టైం ట్రేడర్ అలాగే ట్రైనర్ అయ్యారు. ట్రేడింగ్ లోకి వచ్చిన కొత్తలో ఆయన నష్టాలను కూడా చూశారు. ప్రస్తుతం ఆయన అకాడమీ హిందీ, ఇంగ్లీష్, మరాఠీలో కోర్సులు ఆఫర్ చేస్తోంది. ఇప్పటి వరకు దాదాపు 18వేల మందికి ట్రేడింగ్ గురించి ట్రైనింగ్ ఇచ్చారు 52 ఏళ్ల థానే. నాలుగు మాడ్యూల్స్ కింద ఉండే ట్రేడింగ్ శిక్షణ కోర్సులో ఒక్కో మాడ్యూల్ రూ.18వేలకు సాథే అకాడమీ ఆఫర్ చేస్తోంది.

## కేబుల్స్ కట్ ఎఫెక్ట్.. హైదరాబాద్‌లోని మణికొండ RTO ఆఫీస్ మూసేశారు !




**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా: హైదరాబాద్‌లోని మణికొండ RTO ఆఫీస్‌లో సేవలు రెండు రోజులుగా స్తంభించాయి. ఇంటర్నెట్ సేవలు రాకపోవడంతో మణికొండ ఆర్టీవో కార్యాలయాన్ని అధికారులు మంగళవారం మూసివేశారు. ఇంటర్నెట్ సదుపాయాలు వచ్చిన తర్వాతే స్లాట్ బుకింగ్ చేసుకోవాలని వాహనదారులకు సూచిస్తూ గేటు బయట నోటీసు పెట్టారు. విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో మణికొండ ఆర్టీసీ ఆఫీస్ దగ్గరలోని 5 కిలోమీటర్ల మేర విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను విద్యుత్ శాఖ సిబ్బంది కట్ చేశారు. ఈ కారణంగా.. మణికొండ %=ూ% కార్యాలయానికి ఇంటర్నెట్ బంద్ అయింది. ఈ విషయం తెలియక.. మణికొండ ఆర్టీవో ఆఫీస్?కు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.విద్యుత్తు స్తంభాలకు అనుమతి లేకుండా ఉన్న కేబుళ్లను వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు సోమవారం ఆదేశించిన సంగతి తెలిసిందే. అనుమతులు ఉన్న వాటిని గుర్తించి, అవి ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటే చట్ట ప్రకారం నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని చెప్పింది. వాటిపై చట్ట ప్రకారం తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అంతేగాకుండా అనుమతులున్న కేబుల్ ఏజెన్సీలు అనధికారిక కేబుళ్లను తొలగించడానికి విద్యుత్తు సిబ్బందికి సహకరించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# మీ ఆప్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు ఇలా చెప్పండి

**హైదరాబాద్ పెన్ పవర్:**స్మార్ట్ ఫోన్ వచ్చిన తరువాత ప్రతి పండుగకు ...ఉత్సవానికి బంధువులకు.. స్నేహితులకు వాట్సప్? ద్వారా శుభాకాంక్షలు చెబుతున్నారు. ఈ వినాయక చవితి ( %ూబస్త్రబర్% 27) సందర్భంగా మీ బంధుమిత్రులకు ఇలాంటి సందేశాలతో విష్ చేయండి.

బొజ్జ గణపయ్య మీ కోరికలన్నింటినీ నెరవేర్చేందుకు భక్తితో గణేష్? చతుర్థిని ఆనందంగా జరుపుకోవాలని ... మీకు సకల విజయాలను అందించాలని కోరుకుంటున్నా... మీకు మీ కుటుంబసభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు

గణేశుడు మన జీవితాలను ప్రకాశవంతం చేస్తూ .. జీవితంలో ఎదురయ్యే అన్ని అడ్డంకులను తొలగించి

ఎల్లప్పుడూ ప్రేమ, విజయాన్ని అనుగ్రహించాలని కోరుకుంటూ.. మీకు వినాయక చవితి శుభాకాంక్షలు

కొత్త సూర్యోదయం, కొత్త ప్రారంభం, దివ్య గణేశుడి ఆశీస్సులతో.. ఈ పండుగ సీజన్? లో మీ ఇంట్లో మీ ఇల్లు ఆనందం శ్రేయస్సుతో నిండాలనికోరుకుంటున్నాను.

ఓం వక్రతుండ మహాకాయ... కోటి సూర్య సమప్రభ ..నిర్విఘ్నం కురుమే దేవ...సర్వకార్యేషు సర్వదా... గణపతి బప్పా రాకతో మీకు అన్ని విధాలా సానుకూలత కలగాలని కోరుకుంటూ.. మీకు.. మీ కుటుంబ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు...

ఆ విఘ్నేశ్వరుడు మీరు చేపట్టిన పనులన్నీ విజయవంతం చేయాలని గణపతిని ప్రార్థిస్తూ.. మీక్నునం.. ఐశ్వర్యం.. .. ఆరోగ్యం.. అంతులేని ఆనందంతో పాటు మీ ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. హ్యాపీ వినాయక చతుర్థి....


కొత్త సూర్యోదయం, కొత్త ప్రారంభం, దివ్య గణేశుడి ఆశీస్సులతో.. మీరు అంచలెంచలుగా ఎదగాలని మనసారా కోరుకుంటూ.. మీకు.. మీ కుటుంబసభ్యులకు వినాయక చవితి శు భాకాంక్షలు

ఈ వినాయక చవితి మన దుఃఖాలన్నింటినీ పోగొట్టి.. మన సంతోషాన్ని పెంచి.. మనందరికీ ఆయన అనుగ్రహాన్ని ప్రసాదించాలని..కోరుకుంటూ.. గణేశుడిని ప్రార్థిస్తున్నాను. గణేష్ చతుర్థి శుభాకాంక్షలు....

గణపతి బప్పా మోరియా...మీకు శాంతి... శ్రేయస్సు.. ఆరోగ్యం.. ఐశ్వర్యం.. ఆనందం.. అందిచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. మీకు గణేష్ చతుర్థి శుభాకాంక్షలు.

ప్రతి ముగింపు కొత్తదానికి నాంది .. మన హృదయాలలో వినాయకుడు ఉంటే.. జీవితంలో దేనికి చింతించాల్సిన పని లేదు. ఆయన ఆశీస్సులు... మీకు.. కుటుంబసభ్యులకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ.. మీకు శ్రీ విశ్వావశునామ సంవత్సర వినాయకచవితి శు భాకాంక్షలు.

ఈ వినాయకచవితి నుంచి మీ కలలు తామరపువ్వుల్లా వికసించాలని.. మీకు ఎదురయ్యే ప్రతి సవాలును ఎదుర్కొన్నే ్ణనం.. ధైర్యం.. గణేషుడి మీకు కలుగజేయాలని ప్రార్థిస్తూ.. గణేష్? చతుర్థి శుభాకాంక్షలు..




వినాయకుని లడ్డు ఎంత తియ్యగా ఉంటుందో... మీ జీవితం కూడా అంతే తియ్యగా మారాలని కోరుకుంటూ మీకూ, మీ కుటుంబానికి మోదకాలతో నిండిన వినాయక చవితి శుభాకాంక్షలు..

ఆ లంబోదరుడు మీ కన్నీళ్లను నవ్వులుగా మీ కష్టాలను విజయాలుగా మార్చాలని,కారుమబ్బులు కమ్మిన జీవితాల్లో ఇంద్రధనుసులు విరిసేలా చేయాలని కోరుకుంటూ..మీకు వినాయక చవితి శు భాకాంక్షలుఆ విఘ్నాధిపతి మీకు క్షేమ, స్థైర్య, విజయ, అభయ, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, భోగ భాగ్యాలు ప్రసాదించాలని, సుఖసంతోషాలు చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. మీకు .. మీ కుటుంబ సభ్యులకు వినాయకచవితి శుభాకాంక్షలు..

వినాయకుడి కృపతో మీ ప్రయత్నాలన్నీ ఫలించి, గణేషుడు మీ జీవితంలో అన్ని అడ్డంకులను తొలగించి మీరు అనుకున్న ప్రతి లక్ష్యం చేరుకోవాలని ప్రార్థిస్తూ... మీకు గణేష్ చతుర్థి శుభాకాంక్షలు

గణేశుడు మీకు ఎన్నో చిరునవ్వులు... మరెన్నో వేడుకలను తీసుకురావాలని కోరుకుంటూ.. మీకు, మీ ప్రియమైన వారికి గణేష్ చతుర్థి శు భాకాంక్షలు.

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ..అందరి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ... మట్టి గణపయ్యను పూజిద్దాం...మీకు, మీ కుటుంబసభ్యులకు ...వినాయక చవితి శుభాకాంక్షలు..

# కాణిపాకం బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం : సెప్టెంబర్ 3న రథోత్సవం



**హైదరాబాద్ పెన్ పవర్:**సత్య ప్రమాణాలకు నెలవుగా.. అసత్యాలు చెబితే సింహ స్వప్నంగా చిత్తూరు జిల్లా కాణిపాక శ్రీవరసిద్ధి వినాయకస్వామి క్షేత్రం బాసిల్లుతోంది. కోరిన కోర్కెలు తీర్చే ఆరాధ్యుడిగా పూజలందుకుంటున్నాడు స్వయంభు గణపతి... సిద్ధి.... బుద్ధిని దర్శిస్తే.. విఘ్నాలు హరించి.. సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఇంతటి మహత్యం కలిగిన వరసిద్ధి వినాయక దేవస్థానానికి వెయ్యేళ్ల చరిత్ర ఉన్న కాణిపాకం వినాయకుడి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆ దేవాలయ చరిత్ర గురించి తెలుసుకుందాం. . .

కాణిపాకం వినాయకుడి క్షేత్రంలో ప్రతి సంవత్సరం జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. ఈనెల 28వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. పూర్వం విహారపురి అనే గ్రామంలో ధర్మాచరణ పరాయణులైన ముగ్గురు గుడ్డి, మూగ, చెవిటి వాళ్లుగా జన్మించారు. కర్మఫలాన్ని అనుభవిస్తూ.. వ్యవసాయే జీవనాధారంగా బతికేవారు. ఇక ఆ గ్రామాన్ని కరువు కాటకాలు చుట్టుముట్టాయి. గ్రామ జనానికి గుక్కెడు నీళ్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రయత్నంలో ఆ ముగ్గురు సోదరులు తమ పొలంలో ఉన్న ఏతం బావిని మరింత లోతుగా తవ్వాలనుకున్నారు. బావిని తవ్వే క్రమంలో ఓ పెద్ద బండరాయి అడ్డుపడింది. దాన్ని తొలగించే యత్నంలో పార రాయికి తగిలి రాయి నుంచి రక్తం చిమ్మింది. ఆ రక్తంతో తడిసిన ఆ ముగ్గురు సోదరులకు అంగ వైకల్యం మటు మాయమైంది. ఈ విషయం ఆ నోట.. ఈనోట పడి.. ఊరంతా తెలిసింది. ఈ విచిత్రం తెలుసుకున్న జనం ఆ స్థలానికి వచ్చి బావిని పూర్తిగా తవ్వి పరిశీలించింది. బావిలోని గణనాథుని రూపం చూసి భక్తి శ్రద్ధలతో పూజిస్తూ.. కొబ్బరికాయలు కొట్టారు. అలా స్వామివారి విగ్రహం వద్ద కొట్టిన కొబ్బరికాయల నుంచి వచ్చిన తీర్థం కాణి భూమి (కాణి అంటే ఎకరం పొలం అని అర్థం)లోకి పారింది. అప్పటి నుంచి విహారపురి గ్రామం కాణిపారకమ్?అని.. అది కాస్త కాలక్రమేణా కాణిపాకంగా మారింది. ఇలా స్వామి వారు స్వయంభుగా వెలసి.. కోరిన కోర్కెలు తీర్చే గణనాథుడిగా భక్తుల చేత పూజలందుకుంటున్నాడు.

సత్య ప్రమాణాలకు ఆరాధ్యుడిగా కాణిపాక శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయం వెలుగొందుతోంది. తప్పు చేసే వ్యక్తులను స్వామి సన్నిధిలో ప్రమాణం చేయిస్తే.. ఆది దేవుడే శిక్షిస్తాడని భక్తుల విశ్వాసం. వ్యసనాలకు బానిసలైన వారిని కూడా తీసుకొచ్చి ఇక్కడ ప్రమాణం చేయిస్తే.. వాటికి దూరంగా ఉంటారని భక్తుల నమ్మకం. సవాల్.. ప్రతి సవాళ్లలో కూడా సత్య ప్రమాణాలకు కాణిపాక వరసిద్ధి వినాయకస్వామిని ప్రతి ఒక్కరూ తలచుకుంటారు. దీంతో పాటు గణపతి హోమం, సంకటహర గణపతి వ్రతాలకు భక్తుల విశేషంగా కొలుస్తారు. కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ప్రతి రోజు స్వామి వారు వివిధ వాహన సేవల్లో దర్శనమివ్వనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్ దీపాలంకరణతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. పెయింటింగ్ పనులను పూర్తి చేశారు. పుష్పాలంకరణ, అన్నదానం, ప్రసాదం, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తుల వసతులు తదితర అంశాలపై ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్రతి రోజు అభిషేకం, స్వామి దర్శనం, ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరగనున్నాయి...

# హైదరాబాద్‌లో గోల్డ్ తాకట్టు పెట్టేటోళ్లు జర భద్రం.. ఫిలిం నగర్‌లో 2 వందల మంది నిండా మునిగారు !

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సిటీలోని ఫిలిం నగర్?లో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. కుదువ పెట్టిన నగలతో వ్యాపారి ఉడాయించడంతో అతని దగ్గర బంగారం కుదువ పెట్టిన స్థానికులు లబోదిబోమన్నారు. ఫిలిం నగర్?లో మాణిక్ జ్యూవెలరీస్ పేరుతో మాణిక్ అనే వ్యక్తి నగల అమ్మకాలు, కుదువ వ్యాపారం చేస్తున్నాడు. మాణిక్ చౌదరి షాపు కొన్నేళ్ల నుంచి ఉండటంతో స్థానికులు నమ్మకంతో అతని దగ్గర నగలు కుదువ పెట్టారు. అయితే.. వారం రోజులుగా మాణిక్ చౌదరి షాప్ తెరవడం లేదు. ఇంట్లో కూడా ఎవరూ లేరు. మాణిక్ చౌదరికి కాల్ చేసినా కలవడం లేదు.

ఊహించని ఈ పరిణామంతో మాణిక్ చౌదరి ఉడాయించాడని స్థానికులకు విషయం అర్థమైపోయింది. మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్?కు బాధితులు క్యూ కట్టారు. సుమారు 2 వందల మంది బాధితులు ఉంటారని




అంచనా. చాలామంది బాధితులకు ఈ విషయం తెలిసి నగల షాప్ దగ్గరకు వెళ్లి చూశారు. బాధితులకు మద్దతుగా జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పోలీసులతో మాట్లాడి న్యాయం చేయిస్తానని హామీ ఇచ్చారు.

**అసలేం జరిగిందంటే..**

అత్యవసర ఆర్థిక అవసరాల కోసం తమ వద్ద ఉన్న తులాల కొద్దీ బంగారాన్ని తాకట్టు పెట్టి వేలలో డబ్బులు తీసుకున్న వారిని మాణిక్ జువెలరీస్ నట్టేట ముంచింది. ఫిలింనగర్ గౌతమ్ నగర్ బస్తీలో రాజస్థాన్ కు చెందిన మాణిక్ చౌదరి కొన్ని సంవత్సరాల క్రితం అతని పేరుపైనే ఒక బంగారు దుకాణాన్ని తెరిచాడు. ఏళ్ల తరబడి షాపు కొనసాగుతుండటంతో స్థానికులంతా అతనిపై నమ్మకం పెంచుకున్నారు.

కుటుంబ ఆర్థిక అవసరాల కోసం తమ దగ్గర ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి కొద్దిపాటి డబ్బులు మాత్రమే తీసుకున్నారు. ఓ మహిళ ఆరు తులాలు బంగారాన్ని తాకట్టు పెట్టి కేవలం లక్ష రూపాయలు మాత్రమే తీసుకుంది. ఇలా ఎంతోమంది తమ బంగారాని కంటే అతి తక్కువ రుణాన్ని పొందారు. కొందరు తాకట్టు పెట్టిన బంగారాన్ని తిరిగి పొందేందుకు అతని వద్ద తీసుకున్న రుణాన్ని సైతం చెల్లించారు.

బ్యాంకుల్లో లాకర్లో ఉన్న బంగారాన్ని తీసుకువచ్చి ఇస్తానని నమ్మించిన డబ్బులు కట్టించుకున్నాడు. సోమవారం షాపు మూసివేసి ఉండడంతో అనుమానం వచ్చిన బాధితులు ఆరా తీసేందుకు ప్రయత్నించగా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో తాము మోసపోయామని గ్రహించి లబోదిబోమంటూ ఫిలింనగర్ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఫిలింనగర్ పోలీసులు పరారీలో ఉన్న మాణిక్ చౌదరి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. బాధితులకు అండగా జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పోలీసులను కలిసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.